


సారైనా మాసుకునే ఆల్బం పట్టుకు రండి. ఇది ఆల్బం కాదు నా హృదయం అంటుండేవారు మీరు. అందులో ముందు పేజీలో అమ్మ ఫోటో వుంది కదూ! నా కూతురింక లేదు. నీ ఫోటో తీసేసాను. అంటూ ఆల్బం మాపించారు. కనీసం ఆఖరి పేజీలో నైనా నా ఫోటో వుండాలని నా కోరిక. ఉంటుందో లేదో రేపు మాస్తాను.

ఇట్లు
మీ
సుచిత్ర

ఉత్తరం చదివిన దినకరరావు హృదయం ఉద్వేగంతో నిండిపోగా పడక్కుర్చీలో కళ్ళు మూసుకు వాలిపోయాడు.

** ** **

తొలి ప్రభాత కిరణం 'అభుమా మెటర్నిటీ హోమ్' లోని పచ్చని చెట్లనీ, పూల మొక్కలనీ ముద్దాడుతుండగా ఓ ఆటో వచ్చి ఆగింది. చేతిలో పళ్ళ బుట్టతో ఓ యాభై ఏళ్ళ వ్యక్తి అందులోంచి దిగి మెటర్నిటీ వార్డు రూం నెంబరు పద్నాలుగు ముందాగాడు. మెల్లిగా తలుపు తోసాడు. గదిలోంచి రెండ్రోజుల క్రితమే ప్రాణం పోసుకున్న ఓ జీవి తాలూకు వింత పరిమళం గుబాళించింది. క్షణం క్రితమే విచ్చుకున్న సుచిత్ర కళ్ళు శూన్యాన్ని సమీక్షిస్తున్నాయి. బెడ్ ప్రక్కన స్టూల్ మీద కూర్చున్న 'అనంత్' లేచి దినకరరావుకి నమస్కరించి ప్రక్కకి తొలిగాడు. రెండు చల్లని చేతులు తన నుదుటిని స్పృశించగానే అప్పుడు మాసింది సుచిత్ర తండ్రిని. వెంటనే అప్రయత్నంగా ఆమె కంట నీరొలికింది. ఓ నాలుగు నిముషాలు ఇద్దరూ చెమ్మగిల్లిన కళ్ళతోనే పలకరించుకున్నారు. దినకరరావు కూతుర్ని పైకెత్తి బుట్టలోంచి ఆల్బం తీసిచ్చాడు. గబగబా ఆల్బంలోని ఆఖరి పేజీ త్రిప్పింది సుచిత్ర. అది ఖాళీగా వుంది.

''అంటే కేవలం ఆశీర్వదించడానికొచ్చావా నాన్నా! మళ్ళీ శాశ్వతంగా నీ దగ్గర నాకు చోటు లేదా'' ఏడుస్తూ అంది.

దినకరరావు చిన్నగా నవ్వి ''ముందు పేజీ మాడమ్మా'' అన్నాడు. సుచిత్ర ముందు పేజీ తీసింది. ఆశ్చర్యం. అందులో తన ఫోటో. సంతోషంతో పదే పదే మాసింది. దినకరరావు లేచి ''ఏడీ నా మనవడు'' అంటూ పక్కనున్న ఉయ్యాలకేసి నడిచాడు. సుచిత్ర మోకాళ్ళమీద గడ్డం ఆన్చి మనవడ్ని ముద్దాడుతున్న తండ్రికేసి తృప్తిగా మాస్తుండిపోయింది. గదిలో ఓ మూల మౌనంగా చేతులు కట్టుకుని తిలకిస్తున్న అనంత్‌కా దృశ్యం మనోహరంగా తోచింది.

*

మీ భారాన్ని తగ్గించలేదూ! మీరు పరువూ ప్రతిష్ఠ అంటూ నాపోయారు. మీ పరువూ ప్రతిష్ట మీ కూతురుకి వరుడ్నెందుకు సంపాదించలేకపోయాయి? అనంత్ మిత్రుల సమక్షంలో ఆదర్శంగా జరిగిన నా వివాహాన్ని లక్ష రకాలుగా అసహ్యంగా వ్యాఖ్యానించిన మన బంధువులు (వీళ్ళంతా ప్రశాంతంగా వున్న సరోవరంలోకి రాళ్ళు విసిరి కల్లోలం సరచే శాడిస్టులు; తిలక్ చెప్పినట్లు తామే దేవుని దూతలమని నమ్మే మూఢులు. కులం పేరుతో మతం పేరుతో మనుషుల్ని ద్వేషించేవాళ్ళు దేవుడికెలా దగ్గరవుతారో నాకెప్పుడూ బోధపడదు)వల్ల నాకేనాడైనా ప్రయోజనం కలిగిందా? భర్త మంచి వాడనీ, నేను అతనితో హాయిగా వున్నాననీ, మేము సుఖంగా బ్రతకడానికి కులం ఏమాత్రం అడ్డు రావట్లేదని తెలియజేసినా మీరు రాలేదు. ఒకవేళ నేను ఈ పెళ్ళి చేసుకోక జీవితాంతం అవివాహితగా వుండిపోతే నా పెళ్ళి కాలేదని అనుక్షణం కుమిలిపోయి వుండేవారు కాదా! నిజం చెప్పండి...అన్నట్లు నిన్నే మీకు మనవడు పుట్టాడు. నేను ప్రస్తుతం 'అభుమా మెటర్నిటీ హోమ్'లోంచే వ్రాస్తున్న ఉత్తరం. నిన్న పుట్టిన మీ మనవణ్ణీ రేపు పుట్టబోయే నన్ను ఆశీర్వదించడానికి మీరు వస్తారని ఆశిస్తున్నా. వచ్చేప్పుడు మీరు పదిలంగా దాచుకుని, రోజుకొక్క

1988 వినాయక చవితి కాలండాటని కథల పోటీలో రు 75/-లు గెల్చుకున్న కథ

## లేడీ సైకిల్

అదొక చిన్న గ్రామం. లేదు అనకుండా అన్ని సౌకర్యాలూ వున్నాయి. నాగరిక వాసనలకు దూరంగానే వుందనుకున్నా. ఆ గ్రామానికి బ్యాంకు ఉద్యోగినిగా ట్రాన్స్‌ఫర్ అయి వచ్చింది మల్లిక. మల్లిక బ్యాంకుకి సైకిలు మీద వెళ్తుంది.

అది ఆ ఊళ్ళో అందరికీ ఆశ్చర్యంగానూ, అవహేళనగానూ వుంది. మల్లిక ఇంటిదగ్గర బయలుదేరింది మొదలు బ్యాంకుకి వెళ్ళే వరకూ గుమ్మాల దగ్గర అమ్మలక్కల విరసన మాపులు, విమర్శలు, వెక్కిరింపులు, గుసగుసలు, నవ్వులు అన్నీ భరిస్తూనే వుంటుంది. మల్లిక తల్లి పరిస్థితి అంతే.

''ఏమ్మా? కూతుర్ని అలా పెంచుతున్నావ్? రేపు పెళ్ళెలా అవుతుంది అని ఒకావిడ, 'పోస్టాఫీసులో మా అమ్మాయీ చేస్తుంది వుద్యోగం. నడిచి వెళ్ళడం లేదూ' మరొకావిడ- 'అలా వెర్రి వేషాలేస్తే మాత్రం నేమూరుకోను అని ఇంకొకమ్మ' ఇలా ముఖం మీదే విమర్శలు భరిస్తూ మౌనంగా బాధపడేది ఆమె.

భర్త పోయి కుటుంబ భారం కూతురు మీద పడటం ఒక బాధ అయితే, ఇలా అందరి విమర్శలకు గురికావడం అంతకంటె పెద్ద బాధ అయింది ఆ తల్లికి. మనుషుల స్వభావాలూ, తత్వాలూ ఎరిగిన మల్లిక తల్లికి చెప్పేది. ''పిరికివారిని భయపెడుతుంది మన సమాజం. నేసేది తప్పుకానప్పుడు ఎవరికీ భయపడనవసరం లేదమ్మా. ఎవరో ఏదో అన్నారని బాధపడిపోయి, భయపడిపోతే కర్తవ్యాన్ని నిర్వర్తించలేని బలహీనత మనలో చోటుచేసుకుంటుంది'' కూతురు మాటలతో ఎంతో ధైర్యం వచ్చేసింది ఆ తల్లికి. పైగా సైకిలు మీద ఆఫీసుకి వెళ్ళి వస్తూ రోజుకి నాలుగు గంటలు సేవ్ చేసే మల్లిక తల్లికి చోట పనిలో కూడా సాయం చేస్తుంది. కొత్త కొత్త పద్ధతుల్లో రకరకాల కాయగూరలు పండిస్తున్నారు తల్లీ కూతుళ్ళు. ఇప్పుడా వీధిలో అందరికీ తాజా కూరలు తక్కువ ఖరీదుకి దొరుకుతున్నాయి. మల్లిక కుటుంబం అంత దర్జాగా ఎందుకుందో అర్థమవుతోంది అందరికీ- అయితే ముఖ్యంగా ఇక్కడ మెచ్చుకోవలసిందేమిటంటే మల్లిక వాళ్ళు ఆ ఊరు వచ్చి ఒక సంవత్సరం నిండిందో లేదో పది, పన్నెండు లేడీస్ సైకిళ్ళు వెలిశాయి ఆ ఊళ్ళో. సైకిళ్ళ మీద వెళ్ళే యువతుల్ని మాసి చిన్నగా నవ్వుకుంటుంది మల్లిక.

—ఆర్. పద్మజ

### అరుంధతి

''ఏం పెళ్లికొడుకువయ్యా అరుంధతిని మాడమంటే ఆడవాళ్లను మాస్తావేం?''

''అదిగో ఆ గుంపులో వున్న అరుంధతిని మాస్తూనే వున్నాముగా....''

—హిమజారమణ

